ఆర్‌టిసి బస్ టైరు పగిలి ముగ్గురికి గాయాలు

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: ఆర్టీసీ బస్సు టైరు పగిలి ముగ్గురు ప్రయాణికులకు గాయాలైన సంఘటన హుస్నాబాద్‌లో బుదవారం జరిగింది. వివరాల్లోకి వెళితే హుస్నాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న టిఎస్02 యూఏ 2602 ఆర్టీసీ అద్దె బస్సు పట్టణంలోని నాగారం రోడ్డులోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ముందు ఒక్కసారిగా టైర్ పేలడంతో టైర్ పైన ఉండే సీట్లో కూర్చున్న ముగ్గురు మహిళా ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించి గాయాలైన మహిళలను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్..

హుస్నాబాద్‌లో బస్‌టైర్ పగిలి ముగ్గురు మహిళలకు గాయాలైన సంఘటన తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే డిఎం వెంకటేశ్వర్లుతో ఫోన్‌లో మాట్లాడారు. జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన మహిళలకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

ధ్వంసం చేసిన విగ్రహాన్ని పరిశీలించిన డిఎస్‌పి

శివ్వంపేట, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త) : మండలంలోని కొంతన్‌పల్లి గ్రామంలో ఈనెల 16న రాత్రీ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని కుడి చెయ్యి ధ్వంసం చేశారు. బుధవారం ధ్వంసం చేసిన విగ్రహాన్ని డిఎస్‌పి వెంకట్‌రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసంచేసినవారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంపై గ్రామనికి చెందిన జంగం దేవలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు.

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కు మొక్కను అందజేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కొల్చారం మండలం రంగంపేట మాధవానంద సరస్వతి ఆశ్రమాన్ని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వామి చాతుర్మాస దీక్ష సందర్భంగా ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా స్పీకర్ గడ్డం ప్రసాద్ పూజల్లో పాల్గొనడానికి విచ్చేయగా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

-సంగారెడ్డి జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా వినాయక నిమర్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి పేర్కొన్నారు. నిమర్జనాన్ని పురష్కరించుకుని ఎస్‌పి రూపేష్ చెన్నూరి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా పర్యవేక్షించారు. మంగళవారం అర్ధరాత్రి వరకుసంగారెడ్డి, మహబూబ్‌సాగర్ చెరువు, సదాశివ పేట, జహీరాబాద్ పట్టణ చెరువులను ఎస్‌పి ప్రత్యక్షంగా పరిశీలించారు. గణపతుల నిమజ్జనాలు ప్రశాంతంగ ముగిసేలా బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా నిమర్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసాయని చెప్పవచ్చు. పండగ ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, గణేష్ కమిటి నిర్వాహకులు, జిల్లా ప్రజలకు ఎస్‌పి కృతజ్ఞతలు తెలిపారు.

సోమవారం 'ప్రజావాణి' : ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: వచ్చే సోమవారం యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు ప్రజావాణి దరఖాస్తులను తహసీల్దార్ పరిష్కరించాలని దరకాస్తుకు సంబంధించిన పరిష్కారం వారం రోజుల్లో రాత పూర్వకంగా అర్జీదారుడికి తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలోనూ ప్రజావాణి జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఆర్డీవో కార్యాలయంలోనూ ప్రజావాణి దరఖాస్తులను అందజేయవచ్చని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.

లోక్ అదాలత్‌పై పోలీసులతో సమన్వయ సమావేశం

పోలీసులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త): జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈనెల 28న గజ్వేల్ కోర్టులో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల సేవాధికార సంస్థ చైర్మన్ సౌమ్య, అడిషనల్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంకలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం పిలుపు మేరకు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం చేయడం జరుగుతుందని, సత్వర మరియు సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదిక అన్నారు. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పోలీస్ విభాగము సంబంధిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, పోలీస్ సిబ్బంది, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది సర్సింహాచారి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శేఖపూర్‌లో దర్గా జాతర ఉత్సవాలు

జహీరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని శేఖపూర్‌లో ఈనెల 19, 20వ తేదీలలో హజరత్ షాబుద్దీన్ తుర్కీ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు దర్గాను అందంగా ముస్తాబు చేసినట్లు ఉత్సవ నిర్వాహకులు కిషోర్ యాఫై, కమిటి అధ్యక్షులు తెలిపారు. కులమతాలకు అతీతంగా జాతర ఉత్సవాలకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్రలోని నాందేడ్, అకోలా, ఔరంగబాద్, ఉస్మానాబాద్, ఉద్గీర్, లాతూర్, ముంబై, పూణే, కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, రాయచూర్, గుల్బర్గా, చించోలి తదితర ప్రాంతాల నుంచి భక్తులు హాజరవుతా రన్నారు. జాతరకు చేరుకునే భక్తులకు అసౌకర్యాలు కల్గకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గురువారం అంతర్జాతీయ ఖవ్వాల్‌లు అనిస్ రాయిస్ సబ్రీ జమ్మూ కాశ్మీర్, హంసర్ హయత్ నజిమీ ఢిల్లీలు తమ ప్రదర్వనను నిర్వహిస్తారన్నారు. రెండవరోజు అజీమ్ నాజ ముంబై,, ముజ్జబా నాజ అలహాబాద్‌లు తమ ప్రదర్శనలు చేస్తారన్నారు. రెండవ రోజు ప్రత్యేక ఖవ్వాల్‌గా జునేద్ సుల్తానీ భక్తి గీతాలు అలపించనున్నారన్నారు. జాతరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, సామాజిక సేవకులు హాజరువుతున్నారన్నారు.

శేఖాపూర్‌లో జాతర ఉత్సవాలకు ముస్తాబైన దర్గా దృశ్యం

ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితా తయారీ పై చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న తేదీన జిల్లాలోని 491 గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. చివరి ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా సమర్థవంతంగా తయారుచేసేందుకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రాజకీయ పార్టీలు పరిశీలించి ఈ నెల 21న తేదీ వరకు సలహాలు, సూచనలు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఎంపిడిఓ కార్యాలయంలో అందించాలన్నారు. ఈ నెల 19న మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వీకరించిన సూచనలు, సలహాలను పరిశీలించి ఈనెల 28న చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట మండలం నుంచి నారాయణరావుపేట మండంలోకి మారిన 15 గ్రామ పంచాయతీలు 8 పునరావాస కాలనీల గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి సవరణ రాగానే వాటికి సైతం డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ జారీ చేస్తామన్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా రాజకీయ ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. 500 మందికి మించకుండా ఒక పోలింగ్ బూత్‌లో ఓటర్లు ఉండేలా చూడాలన్నారు. కులగణన నిర్వహించి రిజర్వేషన్లను గుర్తించిన తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జడ్పీ సీఈఓ రమేష్, డివిజన్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు), బిఆర్ఎస్ నాయకులు మోహన్ లాల్, మహేందర్, గయాజోద్దీన్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

బిఆర్ఎస్ అనాలోచిత పాలనతో అప్పుల ఊబిలో రాష్ట్రం

శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్

కొల్చారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: గత బీఆర్ఎస్ పార్టీ అనాలోచిత పాలన, నిర్ణయాలతో రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, ఈ అప్పులను అధిగమిస్తూ మా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, అలాగే మెనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని శాసన సభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ అన్నారు. బుధవారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట పీఠాధిపతులు మాధవానంద స్వామి ఆశ్రమాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. అంతకంటే ముందు ఆశ్రమానికి వెళ్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అలాగే రంగంపేట గ్రామ కాంగ్రెస్‌పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మాధవానంద స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించచారు. అనంతరం మీడియాతో గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అలాగే మెనీఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, కొల్చారం తహశీల్దార్ గఫార్ మియా, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి రమేష్, కొమ్ముల రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొండ కృష్ణ, పార్టీ నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలని టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటీఎఫ్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశల వారీ నిరసనలలో భాగంగా పట్టణంలోని గురుకులంలో నల్ల బ్యాడ్జ్‌లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని ఉపాధ్యాయులు వత్తిడి లేకుండా పనిచేసెటట్లు ఉండాలన్నారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టికాహార, శారీరక వ్యాయామ లోపం వివిధ మానసిక రుగ్మతలను దారితీసి ఆత్మ హత్యలకు కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటిల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జీవోనెంబర్ 16 పాఠశాల విద్య తేదీ 02.07.2024ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారని, ఈ టైంటేబుల్ శాస్త్రీయంగా లేదని, విద్యార్థులపై వత్తిడి పెంచే విధంగాఉందని, శారిరక మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావం చేస్తుందని ఆందోళన వ్యక్తమవుతుందన్నారు. పాఠశాల ప్రాంగణంలో వసతి గృహాలు లేనందున నూతన పనివేళలు సిబ్బందికి కూడ కష్టంగా మారినట్లు అన్నారు. ఉదయం 8 గంటలకు స్కూలుకు వచ్చిన ఉపాధ్యాయులు కొందరు రాత్రి 9 గంటల వరకు ఉండాలని, రాత్రి డ్యూటీ ఉన్నవారు మరుసటి రోజు మధ్యాహ్నం 2:30 వరకు ఉండాల్సి ఉంటుందన్నారు. ఖాళీ సమయంలో కనీసం విశ్రాంతి తీసుకునే అవకాశం పాఠశాలలలో లేదన్నారు. నైట్‌స్టడీ తరువాత 9 గంటలకు ఇంటికి వెళ్లాలంటే సొంత వాహనం ఉంటే తప్ప వెళ్లలేని పరిస్థితి అని, మహిళలకు అయితే రక్షణ, భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకోవాలని, ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు సమర్థవంతంగా బోధించగలరని ఆ మేరకు టైం టేబుల్‌ను సవరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభ, రాణి, మండల ప్రధాన కార్యదర్శి రంగయ్యనాయుడు, కార్యదర్శి హాలీం, గురుకుల ఉపాధ్యాయులు జయ, స్వప్న, ఉమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి

డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీల్లోగల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించిన జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో డీపీవో యాదయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జగరవచ్చని తెలిపారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ప్రదర్శించామని, వాటిని పరిశీలించి, వాటిలో అభ్యంతరాలను తెలియజేయాలని, తద్వారా ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే చేయవచ్చని, ఇంతుకుముందు అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలవలే ఈ గ్రామ పంచాయితీ ఎన్నికల్లోనూ సహాయ సహకారాలు అందించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ప్రచురించిన ఓటర్ల జాబితాను గత పార్లమెంట్ ఎన్నికల ఓటర్ల జాబితా అయిన తేదీ 08-02-2024 నాటి జాబితాను తీసుకొని వార్డుల వారీగా చేయడం జరిగింది. ఇటీటన ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నను తేదీ 14-09-2024 నుండి 21-09-2024 వరకు అభ్యంతరాలని లేఖ ద్వారా వారి సంబంధిత మం డల ఎంపీడీవో కానీ, వారి గ్రామ పంచాయతీ కార్య దర్శికి కానీ తెలపాలని చెప్పడం జరిగింది. 21- 09-2024 తరువాత ఎటువంటి అభ్యంతరాలను స్వీకరించబోమని తెలిపారు. మండల స్థాయిలో కూడా తేదీ 19-09-2024 రోజు రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ పంచాయితీల నందు తది ఓటర్ల జాబితా తేదీ 28-09-2024 రోజున ప్రచురణ చేస్తామని తెలిపారు. సమావేశంలో వివిధ పోలిటికల్ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

నీటిని మురుగు కాలువలోకి మళ్లించేందుకు చేసిన ఏర్పాట్ల దృశ్యం

వార్త ఎఫెక్ట్

మురుగు కాల్వలోకి వర్షం నీరు మళ్లింపు

హుస్నాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త : కోహెడ మండలం సముద్రాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో జాతీయ రహదారి వల్ల ఏర్పడిన సమస్య పట్ల 'ప్రభాతవార్త'లో మూడు రోజులుగా వరుస కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే ఈ సమస్య కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పంది ంచిన ఆయన అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో అధికారులు కాస్త ఆలసత్వం వహించినా ఎట్టకేలకు సమస్యకు తాత్కాలిక పరిష్కారాన్ని చూపారు. జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న మురుగు కాలువలోకి వచ్చే వర్షం నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సీ కాలనీలో వర్షం ముంపుకు గురైన బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మురుగు కాలువలోకి నీరు వెళ్లేందుకు చర్యలు తీసుకున్న అధికారులు ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అక్కడ ఒక కల్వర్టు ఏర్పాటయ్యేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన బిఆర్ఎస్‌నేత సాయికుమార్

మాజీ మంత్రిని కలిసిన సాయికుమార్

మునిపల్లి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ హైద్రాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను నిరంతరం ఎండగట్టాలని హరీష్‌రావు సూచించినట్లు సాయికుమార్ పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని హరీష్‌రావు సూచించారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిల్లోడి నాగేష్, బొడపల్లి శ్రీనివాస్ ఖన్నా, మునిపల్లి మేతరీ నవీన్ తదితరులు ఉన్నారు.

ధరణి సమస్యలపై దరఖాస్తులను సమర్పించాలి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: దరణి సమస్యలపై ఇకపై చిన్నశంకరంపేటలోని తహసీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని తహసీల్ధార్ మన్నన్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో దరణి దరఖాస్తులను స్వీకరించరని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తహసీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని శిక్షించాలి

వెల్దుర్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామంలో ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మాసాయిపేటలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణ డా.బి.ఆర్. అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలు కీర్తిస్తుంటే భారతదేశంలో అవమానాలు జరుగుతున్నాయన్నారు. కొంత మంది దుండగులు కొంతాన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వసం చేశారన్నారు. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి ఇందుకు బాధ్యతలపై దుండగులను గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విద్యార్థి సమాఖ్య జిల్లా అధికార ప్రతినిధు ముక్క వినోద్, అంబేద్కర్ సంఘం నాయకులు జగన్, సూరి, వెంకటేశం, జర్నలిస్టుల ఫోరం నాయకులు విజయ్, దళిత సంఘాల నాయకులు దశరథ, శ్రీకాంత్, కుమార్, రమేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నరేష్, శ్రీకాంత్, రాములు, రామస్వామి, దేవిడ్, కొండయ్య, రుజు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో...

వెల్దుర్తిలోని భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో భీమ్ వారియర్స్, దళిత సంఘాల నాయకులు కొంతాన్‌పల్లి గ్రామానికి తరలి వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తించి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని

నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యువ రైతు ఆత్మహత్య

తొగుట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని కానుగల్ గ్రామానికి చెందిన యువ రైతు రాజు(30) ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబ కలహాలతో ఆర్థిక భారం ఎక్కువై ఇంట్లో నుంచి వెళ్లి తన వ్యవసాయ పొలంలో గులికల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య దివ్య ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

భక్తికి మతం అడ్డు కాదు

ఆదిభట్ల సెప్టెంబరు18,ప్రభాతవార్త : భక్తికి మతం అడ్డు కాదని ఒక యువకుడు నిరూపించాడు.ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని శేరిగూడ గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద షేక్ సల్మాన్ అనే ముస్లిం యువకుడు పూజలు నిర్వహించి తన భక్తిని చాటుకున్నాడు.చిన్నప్పుటి నుండి వినాయకుడిపై ఎంతో భక్తి పెంచుకున్న సల్మాన్‌కి మతం గురించి ఆలోచించకుండా గణేష్ మండపం వద్దకు వెళ్లి తమ భక్తితో పూజ నిర్వహించాడు.ఈ పూజ కార్యక్రమానికి అనుమతించిన హనుమాన్ యూత్ యువకులకు గ్రామస్థుల నుండి అభినందనలు తెలిపారు.ఇలాంటి విషయాలు జరగడం వల్ల భవిష్యత్తులో కులం మతం అనే బేధాలు లేకుండా కలిసికట్టుగా ఐక్యత చాటాలని మరోసారి శేరిగూడ యువకులు నిరూపించారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు టౌన్ సెప్టెంబరు18,ప్రభాతవార్త : అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధికారులకు సూచించారు.తాండూరు నియోజకవర్గ పురోగతికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పక్కా వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు.బుధవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేషనల్ హైవే డీఈ నరేందర్,మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.తాండూరు నియోజకవర్గంలో జరిగే నేషనల్ హైవే రోడ్డు పనులపై చర్చించారు.అదేవిధంగా తాండూరులోని ప్రధాన సమస్యల అయిన చిలుకవాగు ప్రక్షాళన,కాగ్నా నది నుంచి మున్సిపల్ వార్డులకు తాగునీరు అందించే కొత్త పైపులైన్ పనులు,చెక్ డ్యాంల నిర్మాణానికి సంబందించి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేకాకుండా ఇతర పనులను కూడా పూర్తి చేసేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ఏఈ,పబ్లిక్ హెల్త్ డిపి సాజిద్,ఖాజతో పలువురు అధికారులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఆసుపత్రులు,ల్యాబ్‌లు సీజ్

చౌడపూర్ సెప్టెంబరు18, ప్రభాతవార్త : చౌడపూర్ మండల కేంద్రంలో బుధవారం వికారాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ ఆదేశానుసారం వికారాబాద్ జిల్లా వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు.చౌడపూర్ మండల కేంద్రంలో అదనపు డిఎంహెచ్ఓ జీవరాజ్ ఆధ్వర్యంలో గుర్తింపు లేని మూడు ప్రైవేట్ క్లినిక్‌లను ,రెండు డయాగ్నెస్టిక్ సెంటర్లను తనిఖీ చేసిన తర్వాత సరైన పత్రాలు లేవని,ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవనే కారణాలతో సీజ్ చేశామని డిప్యూటి డిఎంహెచ్ఓ జీవరాజ్ తెలిపారు.ఎలాంటి అర్హతలు లేకున్నా ఆర్.ఎంపిగా క్లినిక్ ఏర్పాటు చేసుకోవడం నేరమని, జిల్లా వైద్యశాఖ నుంచి సరియైన పత్రాలతో అనుమతులు పొందాలని సూచించారు.డయాగ్నస్టిక్ సెంటర్లకు కూడా ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అని తెలిపారు.ఈకార్యక్రమంలో డిఈఎంఓ శ్రీనివాస్,వైద్యాధికారి వాజియుద్దీన్,సిహెచ్ఓ సిరాజుద్దీన్ ,పాల్గొన్నారు.సీజ్ చేసిన వాటిలో ఎస్కే డయాగ్నటిక్ సెంటర్, మదిహా డైగ్నస్టిక్ సెంటర్,మదిహా క్లినిక్,రాజ్యలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్,పిష క్లినిక్,ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఉద్దెమర్రిలో ప్రత్యేక నిధులతో బోరు

శామీర్‌పేట, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త :

మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామ స్మశాన వాటికలో ప్రత్యేక నిధులతో బోరు వేశారు. కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ కృషితో గ్రామానికి రూ 10 లక్షల నిధులు మంజూరయ్యాయని, ఆ నిధులతోనె ఈ బోరు వేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు యాదవ్,మాజీ సర్పంచ్‌లు వెంకటేష్, బాల నర్సింహ, నాయకులు విష్ణుగౌడ్, వెంకటేష్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు, పండ్ల కలెక్షన్ సెంటర్ ప్రారంభం

శామీర్‌పేట, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త : ఫార్మ్ రైస్ వన్ ప్రాజెక్టు ద్వారా శామీర్‌పేటలోని ఎఫ్ఏసిఎస్‌సంఘం పరిధిలో రాష్ట్రంలోనె మొట్టమొదటి సారిగా కూరగాయలు, పండ్ల కలెక్షన్ కేంద్రాన్ని బుదవారం టిఎస్‌సిఎబి చైర్మన్ రవీందర్ రావు, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, నాబార్డు సిజిఎం సుశీల, ప్రపంచ బేయర్ సంస్థ ప్రతినిధి జెర్మి విలియమ్స్, రోస్లిన్‌లు ప్రారంభించారు. ఈ కేంద్రం ఏర్పాటుతో దళారుల నుండి రైతులను కాపాడటంతో పాటు సాగు ఖర్చులు తగ్గించి రైతులకు ఆర్థిక బరోస కల్పించనున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదే విదంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు నాణ్యమైనవి అతి తక్కువ ధరలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను నివారించండి

తహసీల్దార్‌కు వినతిపత్రంను అందిస్తున్న గ్రామప్రజలు.

బొంరాస్‌పేట్,సెప్టెంబర్18,ప్రభాతవార్త : ఆక్రమ ఇసుక రవాణాను నివారించాలని తహస్దీర్ పద్మావతికి బొంరాస్‌పేట్ మండలం మహంతీపూర్ గ్రామప్రజలు వినతిపత్రంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం సరిహద్దులో ఉన్న వాగులో ప్రతి రోజు అక్రమంగా ఇసుకరవాణా జరుగుతుందని తెలిపారు.ఇలాగే ప్రతిరోజు ఇసుక రవాణా జరిగితే రైతుల వ్యవసాయ బోర్లు ఎండిపోతాయని అన్నారు.ఇప్పటి వరకు అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలను అందించడం జరిగిందని ఎవ్వరూ కూడా పట్టించుకోలేదని ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోని మాకు న్యాయంచేయాలని తహసీల్దార్‌ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, రాములు, చంద్రయ్య,అంజనేయులు,బాబయ్య,కిష్టయ్య,మొగులయ్య,లాలయ్య,లక్ష్మయ్య,రైతులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్,సెప్టెంబర్ 18ప్రభాతవార్త

ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే సూచించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. బుధవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు జాబితా సవరణలపై కొడంగల్ నియోజకవర్గ స్థాయిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహశీల్దార్ విజయ్‌కుమార్‌తో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు రానున్న స్థానిక ఎన్నికలకు సంభందించి ఓటరు జాబితాను పకడ్బందిగా సిద్ధం చేస్తున్నామన్నారు.ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు చేర్పులు అధికారులే స్వయంగా ప్రతి ఒంటికి వచ్చి వివరాలను సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.అదేవిధంగా స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ఓటర్ సవరణ ఇంటింటి సర్వేలో భాగంగా క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పర్యవేక్షించారు.సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం : ఎమ్మెల్యే వీర్లపల్లి

కొత్తూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :

కొత్తూర్ మండల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలను ఇన్ముల్‌నర్వ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని క్రీడలను ప్రారంభించి విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు పాఠశాల పఠానానికి తోడు క్రీడల్లో కూడా చురుకైన పాత్ర పోషించాలని, క్రీడలు శారీరక, మానసిక దారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. అలాగే ఇలాంటి పోటీల ద్వారా వారు తమ ప్రతిభను చాటుకోగలరని, భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు పొందేందుకు మద్దతు కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో కిష్టారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జె.సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, రవికుమార్‌గుప్తా, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

పోచారం మున్సిపల్‌లో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా విద్యార్థుల ర్యాలీ

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్‌లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం అన్నోజిగూడ పాఠశాల ఆవరణలో పరిశుభ్రతపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఏక్ పెడ్ ఏక్ నామ్ నినాదంతో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. పబ్లిక్ టాయిలెట్ల దగ్గర శుభ్రం చేయించడం , విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, ఇన్స్పెసిస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

పోచారంలో లక్షా 72 వేలు ధర పలికిన వినాయకుడి లడ్డూ

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: పోచారం గ్రామంలో సుబాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను ఆకిటి పోచిరెడ్డి లక్షా 72 వేలకు వేలం పాటలో దక్కించుకున్నట్లు తెలిపారు. వినాయకుడి లడ్డూ వేలం పాట అనంతరం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డి, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు, ఎస్ఎస్ఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అవుశాపూర్‌లో....ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్‌లో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం. పావనిజంగయ్య యాదవ్ సందర్శించి పూజలు చేశారు. చైర్‌పర్సన్ రాక సందర్భంగా స్థానిక నాయకులు చైర్‌పర్సన్ దంపతులకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల దేవేందర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సల్మాన్‌ఖాన్, డొంకెని శంకర్ గౌడ్, కంచర్ల అరుణ, కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో ఫార్మసీ విద్యార్థులకు ఓరియెంటేషన్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: సమాజహితం కోసం విద్యార్థులు సేవలందించాలని ఏయూ ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి అన్నారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ఫార్మసీ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-1 ఆధ్వర్యంలో ఒరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఫార్మసీ డీన్ వసుధభక్షి, ఎన్ఎస్ఎస్ ముఖ్యకార్యదర్శి డాక్టర్ చెన్నకేశ్ మల్లేశలు విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల భాధ్యతలు, నాయకత్వం, సమాజానికి చేయాల్సిన సేవలను వారు వివరించారు. ఈసందర్భంగా విద్యార్థుల నృత్యాలు, పాటలు, పూర్వవిద్యార్థుల అనుభవాలు, వారు సాధించిన విజయాలను వివరించి విద్యార్థులను ప్రేరేపించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధికారి డాక్టర్ రాజేందర్ కుమార్, మాజీ కార్యక్రమ అధికారి డాక్టర్ నవీన్, విభాగం సమన్వయకర్త బి.తిరుపతి, సుశ్మిత ప్రయాంకలతో పాటు ఇతర ప్రోగ్రామ్ అధికారులు, శిక్షకులు 160 మంది ఫార్మసీ, మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ శోభాయాత్ర..లడ్డూ వేలం రూ.67,116లు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: వెంకటాపూర్‌లోని వైభవ్‌కాలనీలో గణేశ్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శ్రీవైభవ్ సాయిబాబా మందిర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరస్వామిని ప్రతిష్టించి భక్తితో పూజలు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఈసందర్భంగా గణపతి చేతిలోని లడ్డూను వేలం వేయగా రూ.67,116లకు కె.కేశవకృష్ణ లడ్డూను దక్కించుకున్నారు. కాలనీ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లుతో పాటు కార్యదర్శి పల్లా సతీష్‌రెడ్డి, కోశాధికారులు ఎం.సత్యకుమార్, ఎస్‌వివిఎస్.ప్రసాద్, కార్యవర్గసభ్యులు కెవిఆర్.చౌదరి, బి.రామారావు, సిహెచ్ఎ.శర్మ, కె.సతీష్‌మెహర్, నాగరాజు, డి.వేణుగోపాల్‌రెడ్డి, నల్లబోతు సబిత, డి.పద్మ, కె.మంజుల, కెపి.శర్మ, డి.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవ్‌కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని వైభవ్‌కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక అయ్యింది. కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైభవ్‌కాలనీ అధ్యక్షులుగా నల్లబోతు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పల్లా సతీష్‌రెడ్డి, కోశాధికారులుగా ఎం.సత్యకుమార్, ఎస్‌వివిఎస్.ప్రసాద్, కార్యవర్గసభ్యులుగా కెవిఆర్.చౌదరి, బి.రామారావు, సిహెచ్ఎ.శర్మ, కె.సతీష్‌మెహర్, నాగరాజులు ఎన్నిక అయ్యారు. సాయిబాబా దేవాలయ ఇంచార్జ్‌గా డి.వేణుగోపాల్‌రెడ్డి, ఆలయ టీంగా నల్లబోతు సబిత, డి.పద్మ, కె.మంజుల, సమన్వయకర్తగా కెపి.శర్మ, సభ్యులుగా డి.ప్రభాకర్‌రెడ్డిలను నియమించారు. ఈసందర్భంగా కాలనీ అధ్యక్షులు నల్లబోతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీలో సమస్యలను పరిష్కరిస్తూ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలియజేయగా సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపిఓ రతన్‌సింగ్

కందనెల్లిలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దేముల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని యంపిఓ రతన్‌సింగ్ అన్నారు.బుదవారం స్వచ్ఛత మీ సేవా కార్యక్రమంలో భాగంగా పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామంలో విద్యార్థులచే స్వచ్ఛత ర్యాలీ, మానవహారంనిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా యంపిఓ రతన్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి రోజు చేతులు శుభ్రము చేసుకొని ఆహారం భుజించాలనిఅన్నారు. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఎక్కడ కూడా మురుగునీరు నిల్వకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు మురుగునీరంతా కాలువల ద్వారా పారేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతిఒక్కరు రెండు మొక్కలను నాటే విధంగా కృషిచేయాలని అన్నారు. చెట్లతోనే మానవమనుగడ ముడిపడి ఉందని, భవిషత్ తరాల క్షేమం కోసం మొక్కలను నాటవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓబీ వద్ద వాహనాల రాకపోకలకు వీలుగా రోడ్డు

ఆర్ఓబీ వద్ద వాహనాల రాకపోకలకు రోడ్డు చదును చేయిస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన నిర్మాణ పనులు జరుగుతుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ బుధవారం జేసీబీ యంత్రంతో మట్టిని పోయించి చదును చేయించే పనులు చేయించారు. వంతెనకు పిల్లర్లు నిర్మించి శ్లాబులు వేసేందుకు పనులు చేపట్టగా రైల్వేగేటు మూసి వేయగా రహదారికి ఇరువైపులా రోడ్డు ఇరుకుగా మారడంతో నాలుగుచక్రాల వాహనాలు, ఆటోలు వెళ్లలేని పరిస్థితి ఉండగా స్థానికుల విజ్ఞప్తి మేరకు చైర్‌పర్సన్ స్పందించి కల్కి ఆసుపత్రి వైపు రోడ్డును చదును చేయించి డోజర్‌తో రోడ్డుపై వాహనాల రాకపోకలకు వీలుగా ఏర్పాటు చేయించారు. జేపీసీ నాయకులు మారం లక్ష్మారెడ్డి, నాయకులు ఎంఎ.ఫారూఖ్, అంజనేయులు, శశిధరణ్, సంజీవ తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీల వారీగా ఓటర్ ముసాయిదా

యాచారం సెప్టెంబరు18,ప్రభాతవార్త : యాచారం మండల ప్రజాపరిషత్ యాచారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు -2024 గ్రామపంచాయతీలు వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ జాబితా తయారు చేయబడినది.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ,సమస్త యాచారం మండల రాజకీయ పార్టీ అధ్యక్షులతో ఈనెల 19 నాడు సమయం 11 గంటలకు ఓటరు జాబితాలో సవరణలు ,అభ్యంతరాల విషయమై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

నేడు ఓటరు జాబితాపై సమావేశం

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 18,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఓటరు జాబితాపై సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పార్టీల అధ్యక్ష, కార్య దర్శులు హాజరు కావాలని ఆయన సూచించారు. అలాగె గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన తెలిపారు.

సేవాలాల్ మహరాజ్..భవానిమాత దీక్షలు ప్రారంభం

బొంరాస్‌పేట్,సెప్టెంబర్18,ప్రభాతవార్త :

బొంరాస్‌పేట్ మండల పరిధిలోని గట్టేగానితాండ, నర్స్యనాయక్ తాండ,కుబ్యనాయక్‌తాండ,బురాన్‌పూర్‌తాండ,మదన్‌పల్లితాండలలో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహరాజ్,భవానిమాత 21 రోజుల దీక్షను మంగళవారం 17-9-2024 నుండి ప్రారంభించడం జరిగిందని సేవ్యానాయక్ స్వామీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దీక్షను స్వీకరించిన స్వాములు 21 రోజులపాటు ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో ఉపవాసదీక్షలు చేస్తారని వారు తెలిపారు.భవానిమాత మాలాధారణను గురుస్వామీ శ్రీమోహన్ మహరాజ్,కిషన్ మహరాజ్,శ్రీ సంజుమహారాజ్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. బంజారా కాశి మహరాష్ట్రలోని పైరదేవి ఆలయంలో ఈ యొక్క 21 రోజుల దీక్షను విరమింపచేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కంమ్లనాయక్, ధన్సింగ్,జగన్‌నాయక్,బాలునాయక్,పాండునాయక్,గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్ చెరువులో ముగిసిన నిమజ్జనం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. చెరువుకట్టపై రెండు క్రేన్ల సహాయంతో దాదాపు 1,700ల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. చాలి విగ్రహాలను చెరువుకట్టపై నుంచి వేయడంతో అక్కడ నీరు లేక మునిగిపోలేదు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేశున్ని వి గ్రహాలను వాహనాలలో ఇక్కడికి తరలించి నిమజ్జనం చేశారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు బందోబస్తు కల్పించి నిమజ్జనం ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఇటీవల రాచకొండ సీపీ సుధీర్‌బాబు చెరువును సందర్శించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించి వెళ్లారు. కాగా విగ్రహాలు నిమజ్జనం చేస్తే నీటిలో మునిగిపోకుండా కుప్పలుగా దర్శనం ఇస్తుండటంతో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ రామతీర్థ, మండల బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు తదితరులు వచ్చి పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్లు సరిగా చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. నిమజ్జనానికి వచ్చిని భక్తులకు త్రాగునీరు కూడా అందించలేదని, నాలుగు క్రేన్లు అందుబాటులో పెట్టాలని కమీష నర్‌ను కోరగా రెండు మాత్రమే పనిచేశాయని కమీషనర్‌కు పోన్ చేస్తే స్పందించడం లేదని వారు ఆరోపించారు. హిందువుల పండుల పట్ల అధికార యంత్రాంగం అలసత్వం ప్రదరి శ్నస్తుందని వారు నిరసన వ్యక్తం చేశారు.

మండలంలో లక్ష 21 వేలకు లడ్డు

నజ్దిక్ సింగారం గ్రామంలో లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్న ఆదిరెడ్డి సమత రాఘవేందర్ రెడ్డి దంపతులు

యాచారం సెప్టెంబరు18,ప్రభాతవార్త :

స్వార్థం అహంతో నిండిపోయిన సమాజంలో నేడు కొంతమంది ఆధ్యాత్మిక సేవలతో వినాయక లడ్డు ప్రసాదం వేలం పాటలో కైవసం చేసుకుని అందరికీ పంచి పెట్టడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామానికి చెందిన అదిరెడ్డి సమత రాఘవేందర్ రెడ్డి సోమవారం చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు ప్రసాదాన్ని లక్ష ఇరవై వేల ఒక్క రూపాయలకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు.వేలం పాటలో పొందిన లడ్డు ప్రసాదాన్ని గ్రామంలో వారందరికీ పంచిపెట్టి సకలజనులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.యాచారం మండలంలోనే అత్యధికంగా లడ్డు ప్రసాద వేలంపాటలో ధర పలికినట్టు పేర్కొంటున్నారు.లక్ష 20వేల ఒక రూపాయి పెట్టి కొన్న లడ్డును ప్రజలందరికీ పంచిపెట్టడం ఎంతో ఆదర్శంగా ఉందని సమతా రాఘవేందర్ రెడ్డి దంపతులను గ్రామస్తులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

విద్యార్థుల్లో స్కిల్స్ పెంచడమే లక్ష్యం

కడ్తాల్,సెప్టెంబరు 18 ప్రభాతవార్త :

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడమేల లక్ష్యంగా తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ పని చేస్తుందని సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా నియమితులైన ఆయన ఇవాళ హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంజనీరింగ్, డిగ్రీ, ఎంబిఎ, ఎంసీఏ, ఫార్మసీ, పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం స్థాపించిన టాస్క్ ఈ కళాశాలలను కార్పోరేట్ సంస్థలతో అనుసంధానం చేసి నైపుణ్యాలను పెంచడమే ముఖ్య ఉద్దేశంగా పని చేస్తుందని వివరించారు. ఆయా కంపెనీలు, ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణను నిర్వహించి ఉద్యోగం కల్పిస్తామని వారన్నారు.

రైతుల నిరాహార దీక్షపై స్పందించని అధికారులు

బొంరాస్‌పేట్,సెప్టెంబర్18,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) బ

కూలిపోయిన మురుగు కాలువ దృశ్యం (ఫైల్‌ఫోటో)

జాతీయ రహదారి కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేష్

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల 2తుర్తి నుండి సిద్దిపేటవరకు జరుగుతున్న జాతీయ రహదారి నెంబర్ 765 డిజి పనుల్లో నాణ్యత పాటించడం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మండిపడ్డారు. ఇటీవల 'ప్రభాతవార్త' లో 'జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపం' శీర్షికతో ప్రచురితమైన వార్తపట్ల ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న మురుగు కాలువ నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం పట్ల లారీ ఎక్కడంతో కూలిన కాలువను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కాలువ నిర్మాణంలోనే కాదు, జాతీయ రహదారి నిర్మాణంలోనూ కాంట్రాక్టర్ నాణ్యత పాటించడం లేదని, ఈ విషయంపై అధికారులు స్పందించకపోవడం పట్ల ఆంతర్యమేంటో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులతోపాటు కాంట్రాక్టర్ చేసిన పనులను పరిశీలించి లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రం

బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ రవీందర్‌గౌడ్

మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

హుస్నాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తోందని బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 80 కోట్ల వరకు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో పండగ పూట తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఈ విషయంలో కేంద్రం పునరాలోచించుకుని పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్, వెంకటేష్, ఎనగందుల శంకర్, వేల్పుల రాజు, దొండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త : పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ మల్లిఖార్జున్‌గౌడ్ సర్ సివి రామణ్, మాంటిస్సొరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులకు డిఆర్‌సిసి, కంపోస్ట్ షెడ్‌ల వద్ద చెత్తను వేరు చేసే విధానం, ఎరువు తయారు విధానం గురించి వివరించారు. తల్లితండ్రులకు పర్యావరణ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవీందర్, బొజ్జ హరీష్, ప్రిన్సిపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వన మహో త్సవ సూపర్‌వైజర్ జాలిగం శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

స్వామి వారికి వెండి ఆభరణాలు అందజేత

స్వామి వారికి వెండి ఆభరణాలు అందజేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామికి వరంగల్‌కు చెందిన భక్తుడు కొండి శ్రీధర్ లతా దంపతులు బుధవారం రూ.85 వేల విలువ చేసే వెండి అభరణాలు అందజేశారు. దేవాలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బెజ్జంకి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : గల్ప్ కార్మికుల సంక్షేమం కోసం గల్ప్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినందుకు బుధవారం మండల కేంద్రంలోని బెజ్జంకిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గల్ప్ కార్మికుల ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి గాజుల సంపత్, జిల్లా అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు లింగాల బాబుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గల్ప్ కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గల్ప్ సేవా సమితి జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకోం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : దేశంలో రాహుల్‌గాంధీకి రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిజెపి, శివసేన పార్టీ నాయకులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు విషం చిమ్మేలా అనుచిత వ్యాఖ్యాలు చేస్తున్నారని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో బుధవారం ఎం.డి.ఇమమ్(అత్తు) ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ కేంద్ర మంత్రి రవణీత్ బిట్టు, బిజెపి నాయకులు తర్వీందర్‌సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల ప్లెక్సీలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీని విమర్శించే కనీస నైతిక హక్కు వారికి లేదన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిపై అవమానించేలా మాట్లాడడం సరికాదన్నారు. రాహుల్‌గాంధీపై మరోసారి అనుచిత వ్యాఖ్యాలు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి రక్షణ లేకుండా చేస్తున్నారని వారు మండిపడ్డారు. రవణీత్ బిట్టు, తర్వీందర్‌సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వెంటనే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముద్దం

బిజెపి నేతల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లక్ష్మీ, పూజల గోపికృష్ణ, అలకుంట మహేందర్, బుచ్చిరెడ్డి, మధు, కలీం, మంద పాండు, రాషాద్, అజ్మత్, గయాజొద్దీన్, అంజిరెడ్డి, జనారెడ్డి, ప్రవీణ్, బాబా, మంద వనజ, కవిత, శారదా, మధు, రేష్మ, భవాని, సుమలత, చాంద్‌పాషా, నవాజ్, చోటా స్మత్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో...

రాహుల్‌గాంధీపై బిజెపి నాయకుడు తన్వీవిందర్ సింగ్ చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ చేర్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బిజెపి, శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా జనగామా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీని విమర్శించే కనీస నైతిక హక్కు బిజెపి, శివసేన నాయకులకు లేదన్నారు. మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యాలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రైతు రుణమాఫీలో ప్రభుత్వం విఫలం

మిరుదొడ్డి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు రైతులకు రుణమాఫీ చేయడంలో ఘోరంగా విఫలమైందని బిఆర్‌ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రుణమాఫీ కానీ బాధిత రైతులతో కలిసి బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ది ఉంటే వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తునే ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండం రాజు మహేందర్‌రెడ్డి, వల్లాల సత్యనారాయణ, సూకూరి లింగం, తుమ్మల బాలరాజు, జోగ్గారి బాలనర్సయ్య, వడ్లూరి నరసింహ్మారెడ్డి, హైమద్, దుర్గారెడ్డి, జక్కుల రాజయ్య, కాస కిష్టయ్య, సత్తు రాజరారెడ్డి పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలి

రెడ్డి జెఎసి రాష్ట్ర చైర్మన్ అప్పంగారి రామిరెడ్డి

మాట్లాడుతున్న రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రతినిధులు

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త : రెడ్డి కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూపాయలు ఐదువేల కోట్లు కేటాయించాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర చైర్మెన్ అప్పంగారి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వారు బుధవారం రామాయంపేటకు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రెడ్డిల సంక్షేమ విషయమై ఎంత మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. తమ పోరాట ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసిందని, కానీ ఇంకా కార్పోరేషన్ చైర్మెన్‌ను నియమించలేదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కుల సంఘం సమస్యల పరిష్కారం విషయమై సానుకూల ధోరణితో ఉందని వారు పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ విదేశీ విద్యానిధికింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు నిదులు మంజూరు చేయాలని రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రెడ్డి ప్రజాప్రతినిదుల సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. సంఘం సభ్యులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడి

గజ్వేల్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త): దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కుటుంబం నుండి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హత్యకు బిజెపి కుట్ర పన్నుతోందని, ఇందుకు ఆ పార్టీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు నిదర్శనమని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిసిసి పిలుపుమేరకు బుధవారం గజ్వేల్‌లో బిజెపి నేత తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో ఎలాంటి సంబంధంలేని బిజెపి కేవలం అధికార కాంక్షతో ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విడగొడుతూ విచ్ఛిన్నకర శక్తిగా మారిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ విమర్శించే ప్రతిపక్ష పార్టీల నేతలపై ఈడి, సిబిఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తూ అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు కుమ్మక్కై చీకటి ఒప్పందాలతో ముందుకెళ్తూ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని, వారి కలలు కల్లలుగా నిలిచిపోక తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో తంజిముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మతీన్, మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, నక్క రేగొండగౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అక్కారం యాదగిరి, రామాగౌడ్, జహీర్, గుంటుకు శ్రీను, ఇక్బాల్, కొండల్‌రెడ్డి, సత్యం, శివులు, డప్పు గణేష్, బాలు, బాలాగౌడ్, సబ్బాని నరేష్, గాజుల శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో తన్వీందర్‌సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా వినాయకుల నిమజ్జనం

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు గజ్వేల్ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. గజ్వేల్ పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం పెద్దమొత్తంలో వినాయకులను నిమజ్జనం చేయగా మంగళవారం సైతం నిమజ్జనం చేయడం జరిగింది. నవరాత్రులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు అందంగా అలంకరించిన వాహనాలపై వినాయకుల శోభాయాత్ర నిర్వహించి చెరువుల్లో నిమజ్జనం చేయడం జరిగింది. గజ్వేల్‌లోని ఢిల్లీవాలా హోటల్ వీధిలో యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథున్ని మంగళవారం రాత్రి నిమజ్జనం చేయడం జరిగింది. ఇక్కడ గణపతి లడ్డూను కాంగ్రెస్ నాయకుడు గాడిపల్లి అనూఫ్ రూ.50వేలకు కైవసం చేసుకోగా, బిజెపి నాయకుడు కాశమైన సందీప్ కలశంను రూ.15,500లకు కైవసం చేసుకున్నారు.

అహ్మదీపూర్‌లో...

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతికి 11 రోజుల పాటు పూజలు ఘనంగా నిర్వహించగా మంగళవారం రాత్రి నిమజ్జనం చేయడం జరిగింది. కొత్తపల్లి బిక్షపతి 15,100 వేలం పాడి గణపతి లడ్డూను కైవసం చేసుకోగా కొత్తపల్లి యాదగిరిగౌడ్ 9,200లకు కలశంను కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయక మండపానికి వివిధ రకాలుగా సహకరించిన మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆకుల ప్రభాకర్, కొత్తపల్లి వెంకట్‌గౌడ్‌లను శాలువాలతో సత్కరించారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు : ఎస్ఐ

ములుగు, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త): యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ఓ కలగానే మిగిలిపోతుందన్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వల్ల ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలన్నారు. మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకున్నట్లయితే 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 నెంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ములుగు పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బై.. బై గణేష

కొల్చారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: డీజే సౌండ్స్, డప్పు చప్పళ్లు, యువతీ యువకుల కేరింతలు..నృత్యాలు..సంప్రదాయ దుస్తులతో కొల్చారం మండల పరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో శ్రీచైతన్య గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుని నిమర్జనోత్సవ శోభాయాత్ర వైభవంగా సాగింది. తెల్లవారు జామున నుంచి గ్రామంలోని వీధుల గుండా వెళ్లి గ్రామ చెరువులోని గంగమ్మ ఒడికి గణేషుడిని సాగనంపి నిమర్జనం చేశారు. శోభయాత్రలో మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీ చైతన్య గణేష్ మండలి ఆధ్వర్యంలో చిన్నారులకు మ్యూజికల్ చైర్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. 11 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న లడ్డును వేలంపాటలో కాంగ్రెస్ నాయకులు నాయిని చిన్న రాయన్న 26 వేలకు వేలంపాటలో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య గణేష్ మండలి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

పూటకో మాటతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-బిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):

అబద్ధపు, అసత్యపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పూటకో మాటతో పబ్బం గడుపుతుందని బిఆర్‌ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీబాసులకు గులాములై పోరాటాలతో, ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వాన్ని,చరిత్రను చెరిపేసే విధంగా రేవంత్‌రెడ్డి సర్కార్ విధానాలు ఉన్నాయన్నారు. దానికి నిదర్శనం సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడమే అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని తుంగలో తొక్కి తూతూ మంత్రంగా రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. రేవంత్‌రెడ్డి విధానాలవల్ల రాష్ట్రంలో పెట్టుబడులు వెళ్ళిపోతున్నాయని, రాష్ట్రం దివాలా అంచుల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

శ్రీసిద్ధివినాయక లడ్డూ వేలం పాట

పటాన్‌చెరు, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గణేష్‌గడ్డ స్వయంభుగా వెలసిన శ్రీసిద్ధి వినాయక ఆలయంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన మంగళవారం వినాయకుడి మూడు లడ్డూలను వేలం వేశారు. వేలం పాటలో మూడు లడ్డూలకుగాను రూ.3లక్షల 35వేలకు భక్తులు దిక్కించుకున్నారు. మొదటి లడ్డూ గడ్డమీది నవిన్ 1లక్ష 75 వేలు,రెండవ లడ్డు రాయచూరు శ్రీవాణి వేణుగోపాల్ ఓడిఎఫ్ వెంకటేశం రూ.1లక్ష 10వేలు మూడవ లడ్డూ గడ్డమిది కుమార్ 50వేలకు వేలం పాటలో దక్కించుకున్న ముగ్గురు భక్తులకు ఆలయ సిబ్బంది స్వామి వారి దర్శనం చేయించి వారిని సన్మానించి లడ్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సుధీర్‌రెడ్డి,ఆలయ ఇంచార్జి ఈవో శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు ఈశ్వర్, సోమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు ఎమ్మెల్యే నివాళులు

జహీరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆయుర్వేదిక్ డాక్టర్ బిచ్చయ్య సతీమణి మాజీ కౌన్సిలర్ కృష్ణవేణికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం నివాళులు అర్పించారు. కృష్ణవేణి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, వార్డు అధ్యక్షులు వెంకట్, నాయకులు నర్సింహారెడ్డి, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయుడిని దర్శించుకున్న ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: పట్టణ శివారులోని రంజోల్ పట్టణంలోని శ్రీదత్తాత్రేయస్వామి ఆలయాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉజ్వల్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. కాగా ఉజ్వల్‌రెడ్డి ఆలయ కమిటీ బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ

అక్కన్నపేట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త : విద్యార్థులు సామాజిక మ్యాధ్యమాలకు దూరంగా ఉండడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ విజయ్‌భాస్కర్ అన్నారు. బుధవారరం మండలంలోని అంతకపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ సెక్యూరిటీ, డ్రైవింగ్, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమోరాల వినియోగం, ఈవ్ టీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మహిళలు, బాలికల అభద్రతా భావానికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. తనతో కాదు అనుకున్నప్పుడు 100, 8712667100లాంటి ఎమర్జెన్సీ నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి స్పందించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దు : ఎస్ఐ

హుస్నాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త : విద్యార్థులు మత్తు పదార్థాలతో పాటు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలు వాడడంవల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, సైబర్ సెక్యూరిటీ, డ్రైవింగ్, మహిళా రక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, విద్యార్థి చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ

శక్తిపీఠంలో పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

శివ్వంపేట, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త) : మండల కేంద్రంలోని బగలాముఖి శక్తిపీఠంలో పౌర్ణమి సందర్భంగా శక్తిపీఠంలో భక్తులతో కిటకిటలాడింది. బుధవారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి హరిద్రార్చన, మంగళహారతి, మహామంత్ర హవనం, హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు. హైకోర్టు సీనియర్ నాయ్యవాది శివకుమర్‌గౌడ్ జన్మదిన సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, కొడకంచి రవిగౌడ్, సుర్యం గౌడ్, పోచగౌడ్, వంజరి కొండల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బుధేరలో సిద్ధరామేశ్వర జయంతి వేడుకలు

మునిపల్లి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని బుదేర చౌరస్తాలో ఎల్లలింగ ఆశ్రమంలో షేడక్షరీ శివయోగి సిద్ధరామేశ్వర జయంతి వేడుకలను బుధవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకలను బుదేరాతో పాటు ఖమ్మపల్లి, మునిపల్లి, కంకోల్, అంతారం, మల్లికార్జునపల్లి, పోల్కంపల్లి, సదాశివపేట, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లా మర్పల్లి, మమిన్‌పేట్ తదితర ప్రాంతాలనుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని జయంతి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జయంతి వేడుకలు హాజరైన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రఘునందన్, రమేష్, మల్లేశం, కృష్ణ, అంజన్న పాల్గొన్నారు.

మనూర్‌లో వినాయకుడి లడ్డూ రూ. 50,555

మనూర్‌లో వినాయకుడి లడ్డును వేలం వేస్తున్న దృశ్యం

మనూర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో హనుమాన్ ఆలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతిష్ఠించుకున్న లంబోదరుడికి భక్తులు 11 రోజులపాటు పూజలు నిర్వహించి మంగళవారం నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్నారు. గణేశుడి చేతిలోని లడ్డూలను వేలం వేయగా గ్రామానికి చెందిన అవిటి అశోక్ 50,555 రూపాయలకు దక్కించుకున్నారు. అశోక్‌కు శాలువాతో సన్మానించి లడ్డూను అందచేశారు. యువకులు, మహిళలు కోలాటలు ఆడుతూ పాడుతూ వినాయకుడి శోభాయాత్ర మంజీరా తీరం వరు కొనసాగింది. మంజీరాలో ఏకదంతుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనం చేశారు.

వినాయకుడిని దర్శించుకున్న సాయికుమార్

వినాయకుడిని పూజిస్తున్న బిఆర్ఎస్ నాయకులు సాయికుమార్

మునిపల్లి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కృషి యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్, మాజీ జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయికుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్, మునిపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, నాయకులు బుదేరా భాస్కర్, హైదలాపూర్ బక్కన్న, నాగరాజ్ గౌడ్, కృషి యువజన సంఘం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్‌చెరు,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహలక్ష్మీ పథం లబ్దిదారులకు సబ్సిడి, గ్యాస్ ప్రొసిడింగ్ పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రుపాయలకే గ్యాస్ సిలిండర్‌ను అందించడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మెట్టుకుమార్ యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, ప్రత్యేక అధికారి దేవుజ, ఎమ్మార్వో రంగారావు,ఎంపీడీవో యాదగిరి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విజయ్ కుమార్,రేషన్ డిలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గణనాథుడి నిమజ్జనం

నర్సాపూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: శ్రీరాంనగర్‌కాలనీలో శ్రీరామ యవజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు కౌన్సిలర్ బుచ్చెష్‌యాదవ్, గోడ రాజేందర్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యావహ ఓంకార్ ఆధ్వర్యంలో జరుగగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్‌గుప్త, బిజెపి నాయకులు రమేశ్‌యాదవ్, నర్సింహారెడ్డి, లోక్‌సత్తా తాలూకా ఇన్‌చార్జీ మిర్యాల చంద్రశేఖర్, మల్లేషం, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఈ గణనాదుడి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. సాయంత్రం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. అందంగా అలంకరించిన వాహనంలో గణనాదుడిని పెట్టి భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో అంగరంగ వైభవంగా ఆట పాటలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక రాయరావు చెరువులో నిమజ్జనం చేశారు.

ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన ఉత్సవాలు

జహీరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: వినాయక చవితి పర్వదినాన కొలువుదీరి 11 రోజులపాటు భక్తులచే పూజలందుకున్న వినాయకుడు మంగళవారం గంగమ్మఒడికి చేరిపోయారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయాగ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిసాయి.పట్టణంలో ఏర్పాటుచేసిన గణనాథుల మండపాల నుంచి మంగళవారం సాయంత్రం వాహనాల్లో కొత్తూర్(బి) గ్రామశివారులోని నారింజ ప్రాజెక్టుకు శోభయత్రగా చేరుకుని నిమజ్జనం చేశారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని నారింజ ప్రాజెక్టు వరకు గుంతల మయంగా ఉన్న రోడ్లను తాత్కాలిక మరమ్మతులు నిర్వహించారు. జహీరాబాదులో ఏర్పాటు చేసిన సార్వజనిక్ ఉత్సవ కమిటీ వేదిక వద్ద ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్దాస్ మనోహర్, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

జీడిమెట్ల డిపో నుంచి గ్రామాలకు బస్సులు నడపాలి

బస్సులు లేక విద్యార్థుల అవస్తలు
వెంటనే నడపాలని గ్రామస్థుల వినతి

మాట్లాడుతున్న నాయకులు

నర్సాపూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ మేరకు నర్సాపూర్ ఆర్టీసీ డిపో నుండి కాకుండా జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి గ్రామాలకు బస్సులను నడపాలని జిన్నారం మండలం గడ్డపోతారం, కిస్టాయపల్లి, గ్రామాల విద్యార్థులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల నుంచి జీడిమెట్ల డిపో నుండి కిస్టాయపల్లి రూట్లో ఆర్టీసి బస్సులు నడిపే వారని తెలిపారు. అప్పుడు మాకు ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. నర్సాపూర్‌లో ఆర్టీసి బస్ ఏర్పాటు కావడంతో గత సంవత్సరం నుండి ఆ డిపో వారు బస్‌లను నడపడంలేదన్నారు. దీంతో విద్యార్థులకు గ్రామాల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. జీడిమెట్ల బస్ డిపోకు వెళ్లి పలుమార్లు వినతిచేసినా ఇప్పటివరకు నడపడంలేదని వారు వాపోయారు. అయితే నర్సాపూర్‌లో ఆర్టీసీ బస్ డిపో ఉన్నందున మీ రూట్లో నర్సాపూర్ డిపో నుండి బస్‌లు నడుపుతారని వారినే అడగాలని ఆర్టీసి అదికారులు తెలిపారన్నారు. ఈమేరకు తమకు నర్సాపూర్ ఆర్టీసి డిపో నుండి కాకుండా జీడిమెట్ల డిపో నుండి బస్సులను నడపాలని వారు డిమాండ్ చేశారు. జీడిమెట్ల డిపో నుండి బస్సులను నడిపతే హైదరాబాద్‌లో చదువుకునే విద్యార్థులకు, ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. జీడిమెట్ల డిపో నుండి కిస్టాయపల్లికి నైట్ అవుట్ బస్‌నువేసి అలాగే రోజంతా 6 ట్రిప్పులు ఆర్టీసీ బస్సులను నడపాలని వారు కోరారు. ఈ సందర్భంగా ధర్నా అనంతరం నర్సాపూర్ ఇన్‌చార్జీ డిపో మేనేజర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. విద్యార్థులకు మద్దతుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మన్నె సత్యం, నాయకులు చిరంజీవి, నవీన్‌లు పైతం నర్సాపూర్ డిపో ఇంచార్జీ డిఎం లక్ష్మణ్‌కు వినతి చేయడం జరిగింది. ఈ కార్యనక్రమంలో విద్యారులు పాల్గొన్నారు.

బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

-మండల ప్రత్యేక అధికారి డిపిఎం మోహన్

అల్లాదుర్గం, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: బ్యాంకుల రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి డిపిఎం మోహన్ అన్నారు. అల్లాదుర్గంలో బుధవారం మండల సమైఖ్య ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. గత సంవత్సరం జరిగిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ఈ ఏడాది అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. ఈసారి నిర్వహించే డ్యాంక్ లింకేజి, శ్రీనిధి, ఎంటర్ప్రైజెస్ గురించి వివరించారు. డాక్టర్ అశ్విని మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి మహిళలకు ప్రతి మంగళవారం ఆసుపత్రులలో పరీక్షలకు నిర్వహిస్తున్నట్లు, మహిళలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, అల్లాదుర్గం ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రమేష్ కుమార్, ఏబీఎన్ నాగరాజు, మండల సమైఖ్యఒబీలు, గ్రామసంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, మండల సమైఖ్యసిబ్బంది, సమైఖ్య సిసిలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నర్సాపూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: పట్టణంలోని ఆవులరాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం నర్సాపూర్ మండలం ఇబ్రాహీంబాద్ గ్రామానికి చెందిన దాడిగె శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 49 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆవుల రాజిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామాగౌడ్, భీమ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే మహిళలు అభివృద్ధి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతో మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాలక్ష్మీ పథకం పత్రాలను బుధవారం గ్రామస్తులకు అందించారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు రూ.2500 రుపాయల చేయూత, రూ.500 గ్యాస్ సిలండర్‌ను అందించనున్నట్లు గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామని హామి ఇచ్చింది. ఈ మేరకు గ్రామాలకు మహలక్ష్మీ పథకాల పత్రాలను గ్రామస్తులకు అందించారు.

రూ. 15 కోట్లతో అమీన్‌పూర్ నుంచి వాణినగర్ రహదారి పనులు

-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: 15 కోట్ల రూపాయలతో అమీన్‌పూర్ నుండి వాణి నగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రహదారి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్‌పూర్ నుండి వాణినగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు.బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్జీటీలకు ఎమ్మెల్సి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రావాల్సిన డీఏ ఇవ్వకుండా, గత రెండు సంవత్సరాలుగా ఐదు బిల్లులను చెల్లించకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బందికి గురిచేస్తుందన్నారు. మెడికల్ బిల్లులను నిలిపివేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు జబ్బర్, గోపాల్, సత్యనారాయణ, కిషన్, శ్రీకాంత్, సతీష్, నరేష్, జహిరోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మొక్కను నాటుతున్న డీఆర్‌డీవో శ్రీనివాసరావు

ప్రతి మహిళ ఇంటికొక మొక్కను నాటాలి : డిఆర్‌డివో

కొల్చారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం నా మొక్క నా బాధ్యత అనే నినాదంతో మహిళా సంఘంలో ఉన్న ప్రతి మహిళ ఇంటికొక మొక్కను వారి వారి స్థలంలో, ఇంటి ఆవరణలో పెంచి మూడు సంవత్సరాల వరకు కాపాడి సామాజిక సేవలో భాగంగా సమాజానికి అంకితం చేయాలని డీఆర్‌డీవో శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, ఐకేపీల ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఈ విధంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో విజయవంతం చేయాలని అందరికీ చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో సరస్వతి, ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీఎం సుశీల, సీసీలు వెంకటేశం, సబిత, వివో, ఓబీలు, వీవోఏఎస్, రాంపూర్ గ్రామ కార్యదర్శి విఠల్, గ్రామ పెద్దలు గోవర్ధన్‌రెడ్డి, నెల్లి రాజు పాల్గొన్నారు.

స్వచ్ఛత అవసరం : ఎంపిడివో

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి స్వచ్ఛతపై అవగాహన కల్గి ఉండాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. బుధవారం మండల పరిధి మదూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులచేత స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతపై తప్పకుండా విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలన్నారు. అప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. వ్యాస రచణ,ఉపన్యాసాల కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల పరిధి కొర్విపల్లి శివారులో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... చేగుంట మండలం భీంరావు గ్రామానికి చెందిన యువకులు మంగ వెంకట్, విజయ్‌కుమార్ మెదక్ పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోలు పంపులో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి విధులు ముగించుకొని ద్విచక్రవాహనం పై ఇంటికి వెళ్తుండగా మండల పరిధి కోర్విపల్లి శివారులోకి రాగానే అడవి పంది ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో మంగవెంకట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వాహదారులు గమనించి 108 అంబులెన్స్‌లో మెదక్‌లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించగా మంగ వెంకటేష్ ముక్కు ఎముక విరిగిపోయిందని, పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపడంతో భాగ్యనగరంలోని యశోధ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. మంగ వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉందని, ప్రభుత్వం,దాతలు ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త: మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన శ్యామల, వెంకటిలు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకోని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. సీఎం సహాయ నిధి నుండి రూ.31500 చెక్కులు మంజూరు కాగా బుధవారం లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్‌గౌడ్, పవన్, సిద్దిరాంరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియు ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త: ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణను ఎన్నికైన్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య తెలిపారు. ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానని ఆయన తెలిపారు.

సత్యనారాయణను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా గణనాథుల నిమజ్జనం

మెదక్ జిల్లా కేంద్రంలో గణనాథుడి శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే నృత్యం

గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో గణేష్ విగ్రహాల నిమర్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండపాల వద్ద మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. గణనాథుడి శోభాయాత్ర మెదక్ పట్టణంలో ఘనంగా జరిగింది. ఇవాళ జరిగిన గణేష్ నిమర్జనంలో భాగంగా చిన్నారులు, యువతీ యువకులతో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి నృత్యాలతో హోరెత్తించారు. గణేష్ శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే నృత్యం ఈ నేపథ్యంలో గణేష్ మండలి ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి నృత్యం చేశారు. యువత సైతం మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు నృత్యం చేస్తూ జై గణేష్ మహారీజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని, ఆ గణనాథుడిని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమర్జనంలో మెదక్ పట్టణ ప్రజలు, యువత భక్తిశ్రద్ధలతో పూజలు చేసి డీజే సౌండ్‌తో నృత్యాలతో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించడం చలా సంతోషంగా ఉందాలని, సంతోషాల మధ్య నిమజ్జనం చేయాలని సూచించారు. అదేవిధంగా కొంటూరు చెరువు వద్ద గణపతుల నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిషోర్, ఆర్‌కె. శ్రీనివాస్, జయరాజ్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, నాయకులు లింగారెడ్డి, ప్రభురెడ్డి, మోచి కిషన్, జుబేర్ అహ్మద్, శంకర్, గోపాల్, సాంగ శ్రీకాంత్, రవి, గట్టేష్, కిరణ్, భువన్, చందుపాషా, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలో విజేతలై బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విజేతలకు బహుమతుల ప్రదానం

నర్సాపూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త: నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలోజరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం మండల విద్యాధికారి బుచ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా నోడల్ అధికారి తారాసింగ్ విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, విఠల్, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్, యుటిఎఫ్ అధ్యక్షులు రవి, వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, శ్రీకాంత్‌గౌడ్, అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో పంటలను పరిశీలించిన అధికారులు

పుల్కల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని బస్వాపూర్, పెద్దరెడ్డిపేట గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్, అరిటి తోటలను బుధవారం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు పరిశీలించారు. పంటల సంరక్షణ చర్యల గురించి సోమేశ్వరరావు రైతులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఆయిల్ ఫామ్ ఏరియా ఎక్స్‌పెన్షన్ స్కీమ్‌లో భాగంగా ఎకరానికి మొక్కలకు 11400 రాయితీ, అంతర పంటల సాగుకు, పంటల సాగుకు 16800 రూపాయలు, డ్రిప్‌కు 22000 రూపాయల రాయితీ పొందవచ్చని సోమేశ్వరరావు సూచించారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సమత, రైతులు మదు, యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ఝరాసంగం, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: మండలంలోని కుప్పాగనర్, మచునూర్ గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఎ) బిక్షపతిలు బుధవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పత్తి, కంది పంటలలో అధిక దిగుబడి కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు, ఏడిఎ రైతులకు వివరించారు. ముంపుకు గురైన పత్తి పంట త్వరగా కోలుకునేందుకు ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను పంటలో వేసుకోవాలన్నారు. ఎరువులు వేయడం కుదరకపోతే 19-19-19 లేదా మల్టీ-కె 10 గ